క్లుప్తంగా

ఘనంగా గురుపూజోత్సవం



సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఈఓలు తదితరులు

బి.కొత్తకోట: స్థానిక ఎమ్మార్సీలో శుక్రవారం గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విద్య కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంఈవోలు రెడ్డిశేఖర్, భీమేశ్వరాచారీ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారికి అభిషేకం

పెద్దతిప్పసముద్రం: స్థానిక శివాలయం సేవకులు సనగరం పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీ అన్నపూర్ణేశ్వరి అమ్మవార్లకు, పార్వతీదేవి అమ్మవారికి కుంకుమాభిషేకం, పూర్ణాహుతి కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

ఆస్పత్రి ఎదుట సీపీఎం నిరసన

మదనపల్లె: మదనపల్లె వైద్య కళాశాలను ప్రైవేటుకు అప్పగింత నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం సీపీఎం నేతలు స్థానిక జిల్లా ఆస్పత్రి ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ ప్రైవేటు పరం చేయొద్దంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన మదనపల్లెకు మంజూరైన వైద్య కళాశాలను కొనసాగించాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఎంపిక



విద్యార్థులతో కాలేజీ అధ్యాపకులు

మదనపల్లె సిటీ: స్థానిక చిత్తూరు రోడ్డులోని ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజీలో టాప్ అకాడమీ ఆధ్వర్యంలో క్యాంపస్ మేళా నిర్వహించారు. టాప్ అకాడమీ హెచ్ఆర్ ధీరజ్ ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. వీరిలో 18 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. వీరికి 3.5 లక్షల వార్షిక వేతనంతో ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను కాలేజీ డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి, ప్రిన్సిపాల్ రాయుడు, ప్లేస్‌మెంట్ ఆఫీసర మనోజ్‌కుమార్, అధ్యాపకులు అభినందించారు.

వ్యక్తికి తీవ్ర గాయాలు



గాయపడిన శివారెడ్డి

ములకలచెరువు: బొలేరో వాహనం ఢీకొని మండలంలోని దేవళచెరువుకు చెందిన శివారెడ్డి (48)కి శుక్రవారం తీవ్ర గాయాలయ్యాయి. మోటార్ సైకిల్‌పై ములకలచెరువు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న బొలేరో వాహనం వేపూరికోట పెట్రోల్ బంక్ వద్ద ఢీకొంది. తీవ్రంగా గాయపడడంతో 108 వాహనంలో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

స్పోర్ట్స్ ఎక్సలెన్సీ అవార్డులు



అవార్డు అందుకుంటున్న సీటీఎం జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం, పీడీలు

మదనపల్లె సిటీ:క్రీడల్లో ప్రతిభకనబరిచినందుకు స్పోర్ట్స్ ఎక్సలెన్సీ అవార్డులను ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం మదనపల్లె, సీటీఎం జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎంలు, పీడీలు అందుకున్నారు. రాష్ట్ర మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, కలెక్టర్ శ్రీధర్ చామకూరి చేతుల మీదుగా జిల్లా మొదటి స్థానం నిలిచిన సీటీఎం జెడ్పీ ఉన్నత పాఠశాల, తృతీయ స్థానం నిలిచిన జెడ్పీ ఉన్నత పాఠశాలకు స్పోర్ట్స్ అవార్డులను మదనపల్లె జెడ్పీ హెచ్ఎం సుబ్బారెడ్డి, పీడీలు అన్సర్, దేవకమ్మ, సీటీఎం హెచ్ఎం చంద్రశేఖర్, పీడీలు నాగరాజ, నరేష్‌లు అందుకున్నారు.

నాణ్యమైన సేవలందించాలి

రాయచోటి టౌన్ : వినియోగదారులకు నాణ్యమైన సేవలందించి మన్ననలు పొందాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణంలోని గాంధీ బజార్‌లో కల్పన ఫ్యాన్సీ స్టోర్ సమీపంలో ఎండీ మొబైల్ షాపును ప్రారంభించారు. కార్యక్రమానికి శ్రీకాంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా పాల్గొన్నారు.

ఉత్తమ బోధకులు.. సమాజ నిర్దేశకులు

ఉపాధ్యాయులే సమాజ మార్గనిర్దేశకులు. భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో వీరి పాత్ర కీలకం. అయితే వీరిలో కొందరు బోధనకే పరిమితం కాకుండా విద్యార్థుల ఆసక్తికనుగుణంగా చెబుతూ వారిలో సృజనాత్మకతను వెలికితీస్తున్నారు. కేవలం విద్యకే పరిమితం కాకుండా సామాజికాంశాల్లో చైతన్య పరుస్తున్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేసిన వారిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం జిల్లా నుంచి పలువురు ఉపాధ్యాయులకు అవార్డులిచ్చి గౌరవించింది.

- విద్యార్థుల ఉన్నతికి కృషి చేసిన గురువులు
- అవార్డులతో సత్కారం



మదనపల్లె సిటీ: జిల్లా కలెక్టర్, మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఆర్. శ్రీనివాసులరెడ్డి

మదనపల్లె సిటీ: మదనపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాల బయాలజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు ఆర్.శ్రీనివాసులరెడ్డి. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. 1990లో ఉద్యోగంలో చేరారు. 2009 నుంచి పాఠశాలలో జాతీయ ప్రతిభా ఉపకార వేతన పరీక్షకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు. ప్రతి ఏడాది ఈ పాఠశాల నుంచి 5 నుంచి 10 మంది ఎంపికవుతున్నారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహించి వారిని సైన్సులో మెరికల్లా తయారు చేస్తున్నారు. గత ఏడాది పదో తరగతిలో సైన్సులో ఒకరికి వందకు వంద మార్కులు, 95 మార్కుల వరకు 15 మంది వరకు వచ్చాయి. ఇప్పటికీ రాష్ట్ర స్థాయి సైన్సు మేళాకు రెండు సార్లు గైడ్ టీచర్‌గా ఎంపికయ్యారు. డ్రాప్‌అవుట్స్‌ను గుర్తించి గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులను పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్, మంత్రి చేతుల మీదుగా ఆర్.శ్రీనివాసులరెడ్డి ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు అందుకున్నారు.

సన్మానం

తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని ప్రతిభ కనబరిచిన ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లా నుంచి మదనపల్లెకు చెందిన రిటైర్డు ఎల్ఎఫ్ఎల్ హెడ్‌మాస్టర్ జీవీ ప్రసాద్‌కు వైఎస్సార్ సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, కల్పలతారెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ టీచర్‌గా వెంకటరమణ



ప్రశంసాపత్రం అందుకున్న వెంకటరమణ

ములకలచెరువు: మండలంలోని సోంపాళ్యం పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఉమ్మడి వెంకటరమణ జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. 2015లో జిల్లా స్థాయి వైజ్ఞానిక ఫొటోలలో విద్యార్థులచే నాటిక ప్రదర్శించి బహుమతి సాధించారు. 2021లో వేమన అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు మెడల్స్ వచ్చేలా ప్రోత్సహించారు. 2023లో జాతీయ స్థాయి పద్యాల పోటీల్లో 8 మంది విద్యార్థులు ఏకంగా వంద పద్యాలు చెప్పి అవార్డులు సాధించడంలో ఆయన కృషి ఎంతో ఉంది.

సేవకు సత్కారం



బి. వెంకటరమణను సత్కరిస్తున్న మంత్రి, జిల్లా కలెక్టర్

పీలేరురూరల్ : జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడుగా పీలేరుకు చెందిన గణిత ఉపాధ్యాయుడు బి. వెంకటరమణ శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, కలెక్టర్ చామకూరి శ్రీధర్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. ప్రస్తుతం మండలంలోని మేళ్లచెరువు జెడ్పీ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న వెంకటరమణ మ్యాథ్స్ ఫలితాల్లో వంద శాతం ఫలితాలు సాధించడం, విద్యార్థులచే జిల్లా, రాష్ట్ర స్థాయి మ్యాథ్స్ ఎగ్జిబిట్స్ ప్రదర్శించడంలో చురుగ్గా పని చేశారు.

బాలకార్మికుల నిర్మూలన కోసం..



విద్యార్థులతో టీచర్ బాలాజీ

రామసముద్రం: మండలంలోని మట్లవారిపల్లె హైస్కూల్‌లో ఇంగ్లిష్ టీచర్‌గా పని చేస్తున్న బాలాజీ శుక్రవారం ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నారు. ఆయన బాలకార్మికుల వ్యవస్థ నిర్మూలన కోసం మామిడిపూడి వెంకటరంగయ్య ఫౌండేషన్ హైదరాబాద్ వారి సహకారంతో సుమారు 1,500 మంది బడిబయట పిల్లలను బడుల్లో చేర్పించారు. నాణ్యమైన విద్య అందించాలనే ఆకాంక్షతో నవోదయ ప్రవేశపరీక్షలు, గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇచ్చారు. సోపాన్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో వేసవి సెలవుల్లో పిల్లలకు సమ్మర్‌క్యాంపులు నిర్వహించారు. అలాగే ఎస్ . కమతంపల్లి పాఠశాలలో పని చేస్తున్న మహిళా ఉపాధ్యాయురాలు బి.జ్యోతి జిల్లా ఉత్తమ అవార్డు పొందారు.

సాంకేతిక విద్యే లక్ష్యం



ప్రసంసాపత్రం అందుకున్న గీతాంజలి

కురబలకోట: మండలంలోని బద్దిపల్లెకు చెందిన రామిశెట్టి గీతాంజలి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. ఈస్కూల్‌లో విద్యార్థుల సంఖ్య 30కి తగ్గకుండా నిర్వహిస్తున్నారు. వేసవి సెలవుల్లో కూడా ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తూ ప్రైవేటు స్కూల్‌కు వెళ్లకుండా ప్రభుత్వ స్కూల్‌లో చేరేలే పాటు పడ్డారు. సొంత నిధులతో నేమ్ బోర్డు, గ్రిల్ గేటు, కంప్యూటర్‌ను సమకూర్చారు. విద్యార్థులకు సాంకేతిక విద్యను అందిచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారు. ఈమె ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. ప్రశంసాపత్రం, షీల్డ్‌ను అందుకున్నారు.

పర్యావరణ పరిరక్షణే ధ్యేయం



గురుమూర్తి

నిమ్మనపల్లె : నిమ్మనపల్లె మండలంలోని బండ్లపై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ)గా పనిచేస్తున్న చేదుపాటి గురుమూర్తి రాష్ట్ర ప్రభుత్వం జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా గుర్తించింది. ఈయన పని చేసిన ప్రతిచోటా చదువులో ఆసక్తి చూపే విద్యార్థులను గుర్తించి, ఆర్థిక ఇబ్బందులతో వారు వెనకడుగు వేయకూడదని భావించి, అండగా నిలుస్తూ వారి చదువులకు భరోసా ఇస్తున్నారు. విద్యార్థులను చదువుతోపాటు పర్యావరణ పరిరక్షణ, సేవాభావం, క్రీడలలో ప్రోత్సహించారు.

ఉత్తమ సేవలకు సత్కారం



బొప్పసముద్రం లక్ష్మన్న

కలకడ : మండలంలోని కే. దొడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ ప్రధానోపాధ్యాయుడిగా బొప్పసముద్రం లక్ష్మన్న పదవీవిరమణ పొందారు. ఆయన పనిచేస్తున్న సమయంలో విద్యార్థులకు ఉన్నతమైన విలువలతో విద్యను అందించి వారి భవిషత్తుకు బాటలు వేశారు. ఈ సేవలను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరించారు. ఈయన మానవత స్వచ్ఛంద సేవాసంస్థ సభ్యుడిగా సేవలందిస్తున్నారు.

నీడ కోసం నిరీక్షణ

బస్ షెల్టర్ లేక ప్రయాణికుల పాట్లు



బస్ షెల్టర్ నిర్మాణానికి నోచుకోని తరిగొండ బస్‌స్టాప్

గుర్రంకొండ: పుణ్యక్షేత్రం తరిగొండలో బస్సు షెల్టర్ లేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. నిలువ నీడ లేక పాట్లు పడుతున్నారు. నిలువ నీడ లేక పాట్లు పడుతున్నారు. బస్సుల కోసం రోడ్డుపైనే పడిగాపులు కాస్తున్నారు. ఇక ఒంటికి, రెంటికి వస్తే ఇక కష్టమే. రాష్ట్రవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు గాంచిన తరిగొండ వెంగమాంబ పుట్టినిల్లు తరిగొండ. దీంతో మన జిల్లా నుంచే కాకా రాయలసీమలోని మిగతా జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు గ్రామంలోని ఆలయానికి వస్తుంటారు. నిత్యం రాకపోకలు సాగించే భక్తులు, పర్యాటకులకు బస్టాండులో కనీసం నిలువనీడలేక ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండులోగానీ, ఆలయం పక్కన బస్‌షెల్టర్లు లేవు. ఈ ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలు, ఆలయానికి సంబంధించిన స్థలాలు ఉన్నప్పటికీ వినియోగించడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. కొందరు సదరు స్థలాలను ఆక్రమించుకొంటున్నారని ఆరోపించారు. అధికారులు స్పందించి బస్‌షెల్టర్లు నిర్మిస్తే అందరికీ సౌకర్యంగా ఉంటుందని గ్రామస్తులు కోరుతున్నారు.

రక్తదానం.. ప్రాణదానంతో సమానం



లోగో ఆవిష్కరిస్తున్న సినీ నటి అనసూయ

మదనపల్లె సిటీ: రక్తదానం.. ప్రాణదానంతో సమానమని,రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని సినీ నటి అనసూయ కోరారు. శుక్రవారం మదనపల్లెలో సినీ నటి హెల్పింగ్‌మైండ్స్ వ్యవస్థాపకులు అబూబకర్‌సిద్దిక్ ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి తమ సంస్థ నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాల గురించి వివరించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం లోగోను ఆమె ఆవిష్కరించారు.

రైతుల సమస్యలు పట్టించుకోని కూటమి ప్రభుత్వం



కలికిరి(వాల్మీకిపురం): పోస్టుకార్డు ఉద్యమాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే



రామసముద్రం: మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

- యూరియా కొరత తీర్చాలని పోస్టుకార్డు ఉద్యమం
- మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కలికిరి(వాల్మీకిపురం): రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతులను విస్మరిస్తోందని పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో రైతులందరికీ యూరియా పంపిణీ చేయాలని వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో పోస్టు కార్డు ఉద్యమాన్ని శుక్రవారం వాల్మీకిపురంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ప్రభుత్వం పట్టించుకోవ౦ం లేదని విమర్శించారు. రైతులకు అవసరమైన యూరియాను సరఫరా చేయాల్సి ఉండగా పూర్తిగా చేతులెత్తేసిన పరిస్థితి నెలకొందని విమర్శించారు. ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేందుకు పోస్టు కార్డు ఉద్యమం ప్రారంభించామని తెలిపారు. పోస్టుకార్డు ఉద్యమంతో యూరియా కొరత తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. రైతుల భాగస్వామ్యంతో వైఎస్సార్‌సీపీ నాయకులు, నాయకులు పెద్ద ఎత్తున పోస్టు కార్డు ఉద్యమంలో పాల్గొనాలని మాజీ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి ఉద్యమాన్ని ఉధృతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పంచాయతీ రాజ్ విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు బిడ్డల కేశవరెడ్డి, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు నీళ్ల భాస్కర్, సోషల్ మీడియా కన్వీనర్ రాజాబాబు, చలపతి, చంద్రశేఖర్, మునిభాస్కర, రిజ్వాన్, శేఖర, సత్య, రైతులు పాల్గొన్నారు.

రామసముద్రం: రైతుల పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వైఎస్సార్‌సీపీ నాయకులు మండిపడ్డారు. శుక్రవారం మినికి గ్రామంలో మండల రైతు సంఘం అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, రైతులు విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో యూరియా ఎరువులు, మందుల కోసం రైతులు ఇబ్బందులు పడలేదని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రైతులను అన్ని విధాలుగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే రైతు సమస్యలపై ఈ నెల 9వ తేదీన రాయచోటిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ మండల కన్వీనర్ కేశవరెడ్డి, మండల బీసీసెల్ అధ్యక్షుడు రెడ్డి వీరేగౌడు, మండల ప్రధాన కార్యదర్శి సీఆర్. ఈశ్వర్ రెడ్డి, దివ్యాంగుల అధ్యక్షుడు రమేష్, నాయకులు సుబ్బారెడ్డి, వాసుదేవరెడ్డి, నాగరాజ, సుబ్రహ్మణ్యం, నారాయణ, హరినాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ



మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో ముస్లింలు

పెద్దతిప్పసముద్రం: మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మండలంలోని ముస్లింలు శుక్రవారం మిలాద్ ఉన్ నబీ వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మసీదుల్లో ప్రవక్త జీవిత చరిత్రపై మౌలానాలు అధ్యాత్మిక ప్రవచనాలు చేశారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని హితవు పలుకుతూ ప్రవక్త సూచించిన సన్మార్గంలో నడవాలని బోధించారు. ఇస్లాం అంటే శాంతికి మరో రూపమని ప్రవక్త మార్గం అనుసరణీయమని పేర్కొన్నారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబీ

పెద్దమండ్యం: మండలంలోని ఎన్‌వోపల్లె పంచాయతీ కలిచెర్ల పాతూరులో మిలాద్ ఉన్ నబీ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాతూరు కూడలి వద్ద జెండాను ఆవిష్కరించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పాతూరు పురవిధులలో మిలాద్ ఉన్ నబీ జెండాను ఊరేగించారు. అలాగే పెద్దమండ్యం పాతూరు జెండా మాను వద్ద మిలాద్ ఉన్ నబీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముతవల్లి గౌస్‌పీరా, మాజీ సర్పంచ్ నజీర్‌అహ్మద్, ఫయాజ్, గౌస్‌బాషా, షబ్బీర్‌వలీ, అమీన్, మహ్మద్ అలి ఖాద్రీ, పెద్దమండ్యంలో ఆశీంసాహెబ్, కార్పెంటర్ అహ్మద్, రెడ్డిగౌష్, గందోడి సయ్యద్‌బాషా, బాబా, చాను, సయ్యద్‌బాషా పాల్గొన్నారు.

వైభవంగా ఓనం పండుగ

మదనపల్లె సిటీ: స్థానిక అయ్యప్పనగర్‌లో వెలసిన బాల అయ్యప్పస్వామి ఆలయంలో శుక్రవారం ఓనం పండుగ పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు కార్తీక్‌దీక్షిత్ స్వామిని ప్రత్యేక అలంకరించారు. ఉదయం అభిషేకం నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

మిట్స్‌లో ఓనం ఉత్సవాలు

కురబలకోట: అంగళ్లులోని మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీలో శుక్రవారం పండగ ఓనం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి పండగ ఉత్సాహాన్ని పంచుకున్నారు. పండగలు సంస్కృతి, సంప్రదాయాలు ప్రతీకయని విద్యార్థులు సమైక్యంగా జరుపుకోవడం అభినందనీయమని చాన్సలర్ ఎస్.ద్వారకనాథ్ అన్నారు.



నృత్యం చేస్తున్న విద్యార్థులు

పనిముట్లు.. ముట్టలేదు!

- మూలనపడిన సబ్సిడీ వ్యవసాయ పనిముట్లు
- తుప్పు పడుతున్న తేనె తయారీ యంత్రాలు



వెలుగు కార్యాలయంలో వృథాగా వ్యయసాయ పరికరాలు, తేనె తయారీ యంత్రాలు

గుర్రంకొండ: గుర్రంకొండలోని వెలుగు కార్యాలయంలో సబ్సిడీ వ్యవసాయ పనిముట్లు మూలనపడ్డాయి. గిరిజనులు తేనే తయారీ కోసం వినియోగించే యంత్రాలు కార్యాలయంలో తుప్పు పడుతున్నాయి. రైతులకు 50శాతం సబ్సిడీపై పంపిణీ చేయడానికి వ్యవసాయ యంత్రాలు ఏడేళ్ల క్రితం స్థానిక వెలుగు కార్యాలయానికి వచ్చాయి. మొత్తం 13 ట్రాక్టర్‌తో దున్నే ఒంటిమడకలు మంజూరయ్యాయి. ఒక్కో మడక విలువ రూ.14.666కాగా అందులో 50 శాతం సబ్సిడీ ఉంటుంది. నిబంధనల మేరకు సబ్సిడీపోను ఒక్కో రైతు రూ. 8,330 చెల్లించాలి. వెలుగు గ్రామ సమాఖ్యల ద్వారా వీటిని అవసరమైన రైతులకు పంపిణీ చేసేందుకు అధికారులకు అప్పట్లో ఆదేశాలు వచ్చాయి. అయితే కిందిస్థాయి సిబ్బంది వీటిని రైతులకు విక్రయించడంలో శ్రద్ధ చూపించడం లేదనే విమర్శలున్నాయి.

అధికారులు చర్యలు తీసుకోవాలి

గిరిజనలకు ఉపాధి కల్పించడం కోసం తేనె తయారీ చేసే యంత్రాలు అప్పట్లో మంజురయ్యాయి. 75 శాతం సబ్సిడీతో వీటిని పంపిణీ చేయాల్సి ఉంది. అయితే ఏళ్లు గడుస్తున్నా అధికారులు వీటి గురించి పట్టించుకోవడం లేదు. గతంలో ఉపాధిహామీ కార్యాలయంలోని మెట్ల దగ్గర పడేశారు. ప్రస్తుతం వెలుగు కార్యాలయంలో ఓ మూలన వీటిని నిరుపయోగంగా పడేశారు. వీటిని పట్టించుకొనే వారు లేకపోవడంతో తుప్పు పటిపోయి రూపురేఖలు మారిపోతున్నాయి. ఏళ్లు గడుస్తున్నా వీటిని ఏం చేయాలో అధికారులకు సరైన సమాచారం లేకపోవడంతో నిరుపయోగంగా మారిపోతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే తగు చర్యలు చేపట్టాల్సి ఉంది.

వైభవంగా ఉరుసు

రాయచోటి జగదాంబసెంటర్ : పాతరాయచోటిలో వెలసిన హజరత్ జమాలుల్లా బాబా ఉరుసు ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో హిందూ, ముస్లింలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి సమాజానికి ఆదర్శం



శ్రీనివాసులరెడ్డిని సన్మానిస్తున్న సీఐ లక్ష్మన్న తదితరులు

కలకడ : ఉపాధ్యాయ వృత్తి సమాజానికి ఆదర్శమని కలకడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి.లక్ష్మన్న అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కలకడ మండలం, కె.బాటవారిపల్లెలోని విద్యారణ్య గురుకులంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. భావిభారత పౌరులను ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత గురువులపైనే ఉందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయుడు కె. శ్రీనివాసులరెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ పీలేరు కన్వీనర్ పాత్తూరి శ్రీకాంత్‌నాయుడు, ఉపాధ్యాయులు వైపీ రమణ, బి.లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

ఆకేపాటిపై ఆరోపణలు తగవు

సుండుపల్లె : రాజంపేట ఎమ్మెల్యే అమరనాథరెడ్డిని విమర్శించే స్థాయి రాజంపేట టీడీపీ ఇన్‌చార్జ్ జగన్ మోహన్‌రాజుది కాదని మండల వైఎస్ఆర్‌సీపీ కన్వీనర్ రామస్వామిరెడ్డి గుర్తు చేశారు. నియోజకవర్గంలో ఎవరి స్థాయి ఏంటో రాజంపేట ప్రజలకు బాగా తెలుసని, మాట్లాడేటప్పుడు ఆలోచించి మాట్లాడాలన్నారు. సుండుపల్లెలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మీరు గతంలో ఎన్నిసార్లు సర్పంచులయ్యారు? ఎన్నిసార్లు వార్డు మెంబర్ అయ్యారో గుర్తు చేసుకోండి అలాంటి మీరు మా ఎమ్మెల్యే గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. అమరనాథరెడ్డి చేపట్టిన కార్యక్రమాలు ఎన్ని ఉన్నాయో మీరు చేపట్టిన కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయో నియోజకవర్గ ప్రజలకు బాగా తెలుసు అన్నారు. ఆయన ప్రజలకు చేసిన సేవలే ఆయనను ఎమ్మెల్యేగా రాజంపేట నియోజకవర్గంలో నిలబెట్టారని అలాంటి నాయకునిపై అసత్య ఆరోపణలు చేయడం సబబు కాదని ఆయన అన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

కలికిరి: ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని వక్తలు అన్నారు. సమాజంలో గురువులకు ఉన్నతస్థానం ఉందన్నారు. శుక్రవారం కలికిరి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో గురుపూజోత్సవ వేడుకల్లో వారు పాల్గొన్నారు. ఈసందర్భంగా మాజీ రాష్ట్రపతి స ర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల స్థాయిలోనే ఉపాధ్యాయులు చిన్న,పెద్ద, గురువు, దైవం విలువలు నేర్పి, సమానత్వం గురించి విద్య విలువలు గురించి తెలియజేసేది ఒక్క ఉపాధ్యాయులు మాత్రమేఅని అన్నారు. ఉపాధ్యాయులు హరినారాయణ, అనురాధ, రాజారెడ్డి పాల్గొన్నారు.